విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 09, జూలై 2023

మహాసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర – ఆత్మకూరు టౌన్ : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రథమ మహాసభలు జయప్రదం చేయండి ఈనెల 31 ఆగస్టు ఒకటో తేదిన జరుగు వ్యవసాయ కార్మిక సంఘం నంద్యాల జిల్లా మొదటి మహాసభను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాధాకృష్ణ పిలుపునిచ్చారు.శనివారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గస్థాయి కార్యకర్త సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడు తూ జిల్లాలోని ప్రభుత్వ బంజరు భూములను అధికార పార్టీ పెత్తందారుల చేతుల్లో ఉన్నాయని నిరుపేదలు నిరుపేదలు గానే ఉన్నారన్నారు. ప్రభుత్వాలు ఎన్ని వచ్చిన నిరుపేదలకు మాత్రం వ్యవసాయ భూములు లేక తరతరాలుగా వ్యవసాయ కూలీలు గానే జీవనం కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. ఈనెల 31 ఆగస్టు ఒకటో తేదీ లలో జరుగు వ్యవసాయ కార్మిక సంఘం మొదటి మహాసభల్లో వ్యవసాయ భూములు పేదలకు పంచే విధంగా అదేవిధంగా ఇల్లు లేని నిరుపేదలకు భూ పోరాటాల ద్వారా నివాస స్థలాలకు పోరాటాలు రూపొందించుకుంటామన్నారు. అటవీ ప్రాంత సమీప గ్రామాల్లో అభివృద్ధికి నోచుకోక అనేకమంది నిరుపేదలు మరింత పేదలు గా మారుతున్నారన్నారు. గిరిజనులు ఎన్ఎస్టీఆర్ నాగార్జున టైగర్ రిజర్వ్ పేరుతో అటవీ ప్రాంత గిరిజనులకు కూడా వ్యవసాయ భూములు లేకుండా అటవీ అధికారులు నిత్యం నిరుపేదలను వేధిస్తున్నారన్నారు ఇలాంటి సమస్యలపై మహాసభలో భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించుకొని పేదలకు వ్యవసాయ భూములు ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాల కోసం ప్రత్యేకంగా తీర్మానాలు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. మహాసభల సందర్భంగా 31వ తేదీ జరుగు బహిరంగ సభలకు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ వ్యవ సాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, రాష్ట్ర కార్యదర్శి కేశవరెడ్డి, జిల్లా అధ్యక్షులు సుబ్బ రాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు,పాల్గొన్నారని తెలి పారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు టి.ప్రతాప్, కొత్తపల్లి, పాములపాడు, వెలుగోడు మండల కార్యదర్శులు కే వెంకట శివుడు, వి ప్రసాద్,సిహారున్, రషీద్, వ్యవసాయ కార్మిక సంఘం పాముల పాడు మండల అధ్యక్షుడు చిలుక ఏసేపు,ఏఐటీయూసీ మండల కార్యదర్శి అహ్మద్ హుస్సేన్,లల్లు, వ్యవసాయకార్మికసంఘంనాయకురాలు రాణమ్మ,మాణిక్యమ్మ,మూర్తియబీ పాల్గొన్నారు.

పది, ఇంటర్ ఓపెన్ స్కూల్ మార్క్స్ మెమోలు సిద్ధం

విశాలాంధ్ర – బేతంచెర్ల రూరల్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఓపెన్ స్కూల్ 10, ఇంటర్మీ డియట్ పాసైన అభ్యర్థులకు మార్కుల జాబితా లు సిద్ధంగా ఉన్నాయని భాగ్యోదయ హై స్కూల్ చైర్మన్ కానాల నాగలక్ష్మి దేవి శనివారం నాడు తెలిపారు. 2023 వ సంవత్సరం ఏప్రిల్ నెలలో ఓపెన్ స్కూల్, ఇంటర్ పరీక్షలు రాసి పాసైన అభ్యర్థులు మార్క్స్ మెమోలు, మైగ్రేషన్ టిసిలు భాగ్యోదయ స్కూల్ నందు సిద్ధపరిచి ఉన్నాయని కనుక అభ్యర్థులు పాఠశాల పదివేలలో వచ్చి తీసుకోవచ్చని ఆమె తెలిపారు. పూర్తి వివరాలకు 9394239596 నెంబర్కు ఫోన్ చేసి సంప్రదించాలని తెలిపారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

విశాలాంధ్ర – చాగలమర్రి : పట్టణంలోని ఆర్ సి ఎం ఉన్నత పాఠశాలలో 2006-2007 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం జరిగింది. కర్నూలు, కడప, అనంతపురం, హైదరాబాదు, చెన్నై,బెంగళూరు తదితర ప్రాంతాల్లో స్థిరపడిన 80 మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. 17 సంవత్సరాల తరువాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. అలనాటి జ్ఞాపకాలను,మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. అనంతరం పూర్వ ప్రధానోపాధ్యాయుడు విజయభాస్కర్ రెడ్డి,అప్పటి ఉపాధ్యాయులైన మౌలాలి, సునీల్,కృష్ణయ్య, మహమ్మద్ గౌస్,సురేష్ ,షేక్షావలి,షాషావలి,చర్చి పాదర్ ప్రకాష్, ఉపాధ్యాయేతర సిబ్బంది బాలస్వామిలను శాలువ, పూలమాలలతో సన్మానించారు. అనంతరం మృతి చెందిన పూర్వ ఉపా ధ్యాయులైన సురేష్ వర్మ, నారాయణమ్మ, చిన్నపురెడ్డి, దస్తగిరిలకు,పూర్వపు విద్యార్థి హుసేన్ భాషాకు నివాళి అర్పించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అమీర్ భాష, ఓబులేసు,ప్రసాద్,డిఎస్ షరీఫ్,చాంద్‌బాష,రాజశేఖరరెడ్డి, రాజారెడ్డి, సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీఎం ఇచ్చిన హామీ నెరవేర్చాలి

విశాలాంధ్ర – గడివేముల : విద్యుత్ కాంట్రాక్టు కార్మికులకు న్యాయం చేస్తామని 2019ఎన్నికల్లో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నెరవేర్చాలని ఏఈసిఈఏ-3045 యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శరత్ కుమార్ కోరారు. శనివారం అయన గడివేముల మండలంలోని గని గ్రామంలో ఉన్న సోలార్ లోని 400కే సబ్ స్టేషన్ నందు విద్యుత్ కాంట్రాక్టు కార్మికులతో సమావేశమైనారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్షం లో ఉన్నప్పుడు విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల దీన స్థితికి చలించి నేను అధికారంలోకి వచ్చిన వెంటనే అనుభవం, అర్హతలను పరిగణలోనికి తీసుకొని వీలైనంత వరకు కార్మికులను క్రమబద్ధీకరణ చేస్తానని మాటీచరన్నారు. కాని అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తయినా ఇచ్చిన మాటను అయన నెరవేర్చక పోవడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన మాటను నిలబెట్టుకొని విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల జీవితాల్లో వెలుగు నింపాలని అయన కోరారు.జిల్లా నాయకులు అదిశేషు, రహీం, కార్మికులు వెంకటేష్, రవి,హరీష్, తిరుపాలు, కార్తీక్ నూర్ బాషా, భార్గవ్ పాల్గొన్నారు.

బీమా పరిహారం జమ

విశాలాంధ్ర – నంద్యాల : కర్షకులకు అండగా ఉండాలన్న ప్రధాన ఉద్దేశంతో ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు డా.వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా పథకం ద్వారా వరుసగా నాలుగవ ఏడాది 2022 ఖరీఫ్ పంట నష్టపోయిన 49,637 మంది రైతులకు రు.46.67 కోట్ల బీమా పరిహారం జమ చేశామని జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. శనివారం రైతు దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాల్ లో లైవ్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో డా.వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా పథకం ద్వారా వరుసగా నాలుగవ ఏడాది 2022 ఖరీఫ్ పంట నష్టపోయిన రాష్ట్రంలోని 10.20లక్షల మంది రైతన్నలకు ఈ ఖరీఫ్ ప్రారంభంలోనే రూ.1,117.21 కోట్ల బీమా పరిహార మొత్తాన్ని కంప్యూటర్ బటన్ నొక్కి నేరుగా జమ చేసే బృహత్తర కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ భాషా, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహనరావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగరాజు, పట్టు పరిశ్రమ అధికారి పరమేశ్వరి, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, వివిధ రైతు సంఘాల నాయకులు తదితరులు వీక్షించారు. అంతకు ముందు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు డా.వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా పథకం ద్వారా వరుసగా నాలుగవ ఏడాది 2022 ఖరీఫ్ పంట నష్టపోయిన 49,637 మంది రైతులకు రు.46.67 కోట్ల బీమా పరిహారం జమ చేశామని తెలిపారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాఖ్ బాషా తదితరుల చేతుల మీదుగా రైతులకు వైఎస్సార్ బీమా పరిహార చెక్కును అందచేశారు.

ఆర్అండ్ బి రోడ్లకు నిధులు మంజూరు

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్రరెడ్డి చొరవతో ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని ఆర్అండ్ బి కనెక్ట్ రోడ్లకు నిధులు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు శనివారం తెలిపారు. ఆళ్లగడ్డ నుంచి అహోబిలం మిగిలిన కనెక్ట్ రోడ్డుకు మూడు కోట్లు, ఆళ్లగడ్డ సుద్ధమల్ల రోడ్డు వయా చిన్న కందుకూరు మీద రూ.3.15 కోట్లు, కంపమల్ల మెట్ట నుండి డబ్ల్యా. గోవిందిన్నే వరకు రూ.1.75 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. జూలై 5న జీవో ఆర్టి నెంబర్ 179 విడుదల చేయడం జరిగిందన్నారు.

రైతులకు పరిహారం చెల్లించకుంటే పనులను అడ్డుకుంటాం

విశాలాంధ్ర – నంద్యాల : నంద్యాల జిల్లా డోన్ నుండి సోమయాజుల పల్లె జాతీయ రహదారి కోసం పనులు ప్రారంభించి రైతులకు నష్ట పరిహారం చెల్లించకుండా రైతులను భయపెట్టి కాంట్రాక్టర్ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అండతో పనులు ప్రారంభించడం దుర్మార్గమని భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు 50 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇచ్చిన తర్వాత పనులు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబాఫక్రుద్దీన్, సిపిఐ పట్టణ కార్యదర్శికే ప్రసాద్. సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి జి సోమన్న. ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ డోన్ నుండి సోమయాజులపల్లె వరకు జాతీయ రహదారికి 56 కిలోమీటర్ల పొడవున ఉన్న దానికి 360 మంది రైతుల నుండి డోన్, బేతంచెర్ల, ఓర్వకల్లు మండలాల రైతుల నుండి135 ఎకరాల భూములను సేకరించి ఆ భూములకు నష్టపరిహారం చెల్లించకుండా 630 కోట్ల రూపాయల టెండర్ వేసి పనులు ప్రారంభించడం జరిగిందని, రైతులు కాంట్రాక్టర్ దగ్గరవెళ్లి నష్ట పరిహారం కావాలని ప్రశ్నిస్తే రైతులను మంత్రి బుగ్గన అనుచరులు, కాంట్రాక్టర్ అనుచరులు భయపెట్టడం తగదని అన్నారు. రాష్ట్రంలో వైయస్సార్ ప్రభుత్వం అధికారులు వచ్చిన తర్వాత రైతుల భూములు లాక్కోవడం పరిపాటి అయిందని అభివృద్ధి ముసుగులో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి రైతులను భయపెట్టి తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని దీనిపై రైతులను సమీకరించి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని, ఈనెల పదో తేదీ జరుగు స్పందన కార్యక్రమంలో కలెక్టర్ కు ఆందోళన నిర్వహించి ఫిర్యాదు చేస్తామని 365 మంది రైతులకు సిపిఐ పార్టీ అండగా ఉండి వారికి ఎకరాకు 50లక్షల రూపాయలు నష్టపోరాటం వచ్చేంతవరకుపెద్దఎత్తునఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

పేదవాడి గుండె చప్పుడు వైఎస్ఆర్

విశాలాంధ్ర – నంద్యాల : పట్టణంలోని ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో వారి నివాసంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ భాషా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేసి వైసిపి నాయకులందరూ సంబరాలు జరుపుకున్నారు.పట్టణంలోని వైయస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి మాట్లాడుతూ తెలుగువారికి పరిచయం అక్కర్లేని పేరు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రెండుసార్లు బాధత్యలు స్వీకరించి తన సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో ఇప్పటికీ చెరగని ముద్ర వేసుకున్నారు.ఆ కష్టాలనే సంక్షేమ పథకాలుగా రూపుదిద్ది ఎంతోమంది అభిమానాన్ని సంపాదించుకున్నారు. ప్రజలకు గుండె చప్పుడయ్యారు.ఆరోగ్య శ్రీనుంచి108వరకు, ఫీజ్ రీయింబర్స్‌మెంట్ నుంచి రుణమాఫీ వరకు ఇలా చెపు ఎకుంటే పోతే చాలా పథకాలే ఉన్నాయన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృత రాజ్, శాంతి రాంవిద్యాసంస్థల డైరెక్టర్‌మిద్దె శివరాం, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్‌సభ్యులు,వార్డుఇన్చార్జీలువైసిపి నాయకులు పాల్గొన్నారు.

అగ్రికల్చర్ ల్యాబ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర – నందికొట్కూరు : రైతు దినోత్సవం సందర్భంగా నందికొట్కూరు పట్టణంలోని స్థానిక వ్యవసాయ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి డాక్టర్ వైయస్సార్ ఇంటిగ్రేటెడ్ అగ్రికల్చర్ ల్యాబ్‌ను శనివారం నియోజకవర్గ ఎమ్మెల్యే ఆర్థర్, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా వారికి వ్యవసాయ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ప్రారంభం అనంతరం నూతనంగా నిర్మించినటువంటి ల్యాబ్ ను పరిశీలించి నియోజకవర్గ పరిధిలోని రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని ల్యాబ్ కు సంబంధించిన అధికారులు రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం వైయస్సార్ ఉచిత పంటల భీమా పథకం ఖరీఫ్ 2022 సంవత్సరం పంట నష్టపరిహారం కింద మంజూరైనటువంటి 10 కోట్ల 37 లక్షల 47 వేల 863 రూపాయల చెక్కును రైతులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మురళి కృష్ణారెడ్డి, ఏ డి ఏ విజయ శేఖర్, ఏవో షేక్షావలి, రైతు సంఘం నాయకులు వంగాల సిద్దారెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు హరి సర్వోత్తమ్ రెడ్డి, సగినేల ఉషనయ్య, తాసిల్దార్ రాజశేఖర్ బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రశాంతి, కౌన్సిలర్లు, వ్యవసాయ శాఖ సిబ్బంది, ముఖ్యమైన వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మి ప్రసన్నకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర – నంద్యాల : దళిత కులానికి చెందిన బాలిక లక్ష్మి ప్రసన్న గోస్పాడు గ్రామం కస్తూరిబా స్కూల్ లో 7వ తరగతి చదువుకుంటుంది. అయితే అమ్మాయికి ఎదో తెలియని విషపురుగు కుట్టిందని స్కూల్ సిబ్బంది ఆ అమ్మాయిని గోస్పాడు గ్రామంలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లి నామమాత్రంగా చూపించి అమ్మాయికి పరిస్థితి విషమించిదనే విషయం తెలుసుకొని తల్లిదండ్రులను పిలిపించి మీ చావు మీరు చావండని చేతులు దులుపుకోవడం దుర్మార్గమని దళిత హక్కుల పోరాట సమితి నంద్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇ. చెన్నయ్య, కొమ్ము ప్రభాకర్లు మండిపడ్డారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మీ ప్రసన్నను పరామర్శించిన దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి మోటా రాముడు, గోస్పాడు మండల సిపిఐ సహాయ కార్యదర్శి గోకారిలు మాట్లాడుతూ గోస్పాడు మండలం కస్తూర్బా బాలికల పాఠశాలల్లో ఏడవ తరగతి చదువుతున్న బాలిక లక్ష్మీ ప్రసన్నకు కాలు దగ్గర ఇన్ ఫెక్షన్ అయ్యి విషపురుగు కుట్టిన చోట కాలు మూడు వేళ్ళకు బొబ్బలు రావడం వలన తల్లిదండ్రులు హుటా హుటిన నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించడం జరుగుతుందన్నారు. కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపల్ ఏమాత్రం స్పందించకుండా ఒక దళిత బిడ్డ అని చిన్న చూపుతో పట్టించుకోకపోవడం దుర్మార్గమని, వెంటనే లక్ష్మీప్రసన్నకు మెరుగైన చికిత్స ఇప్పించి ఆ అమ్మాయి పూర్తిగా కోలుకొనేవరకు పాఠశాల యాజమాన్యమే చూపించాలని డిమాండ్ చేశారు.

మరోసారి వీధికెక్కిన చల్లా కుటుంబ విభేదాలు

విశాలాంధ్ర – అవుకు : స్వర్గీయ శాసనమండలి సభ్యులు చల్లా రామకృష్ణారెడ్డి కుటుంబ విభేదాలు మరోసారి వీధికి ఎక్కాయి. రాష్ట్ర రాజకీయాలలో తనదైన శైలిలో చక్రం తిప్పిన రాజకీయ నాయకుడు చల్లా రామకృష్ణారెడ్డి. బనగానపల్లె నియోజకవర్గంలో బలమైన ఓటు బ్యాంకు కలిగిన నాయకుడు ఈయన. 2014ఎన్నికల్లో బీసీ జనార్దన్ రెడ్డి గెలుపునకు కృషి చేసిన ఈయన మారిన రాజకీయ పరిస్థితుల దృష్ట్యా 2019లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరి కాటసాని రామిరెడ్డి గెలుపుకు కృషి చేశారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చల్లా రామకృష్ణారెడ్డికి ఎమ్మెల్సీ పదవిని కట్టబెట్టారు. కానీ దురదృష్టవశాత్తు చల్లా రామకృష్ణారెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన తనయుడు చల్లా భగీరథ్ రెడ్డిని ఎమ్మెల్సీ పదవి వరించింది. చల్లా భగీరథ్‌రెడ్డి మరణానంతరం కుటుంబంలో ఆధిపత్య పోరు మొదలైంది. చల్లా భగీరథ్ రెడ్డి సతీమణి చల్లా శ్రీలక్ష్మి, చల్లా ప్రభాకర్ రెడ్డి, చల్లా విక్రాంత్ రెడ్డి, చల్లా చైతన్య రెడ్డి, చల్లా చరణ్ రెడ్డిలు ఒక వర్గంగా ఉండగా, చల్లా రామకృష్ణారెడ్డి మొదటి కుమారుడు చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి, చల్లా సూర్యప్రకాశ్ రెడ్డి, చల్లా రాజశేఖర్ రెడ్డి, చల్లా విజయ్ భాస్కర్ రెడ్డి, చల్లా అమర్నాథ్ రెడ్డి, చల్లా రఘునాథ్ రెడ్డిలు మరో వర్గంగా ఉన్నారు. జనవరి ఒకటో తేదీన చల్లా రామకృష్ణారెడ్డి వర్ధంతి రోజున మొదటిసారిగా చల్లా కుటుంబంలో విభేదాలు బహిర్గతమయ్యాయి. అనంత రం జరిగిన పరిణామాలు దృష్ట్యా ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి, చల్లా శ్రీలక్ష్మికి వ్యక్తిగత అంగరక్షకులను ఏర్పాటు చేశారు. తర్వాత మూడు నెలల క్రితం చల్లా శ్రీలక్ష్మి కార్యా లయంలో చల్లా శ్రీలక్ష్మికి,చల్లా కుటుంబంలోని మహిళల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరు వర్గాల మీద కేసులు నమోదు చేశారు. కొంతకాలంగా స్తబ్దుగా ఉన్న ఇరువర్గాలు శనివారం బాహాబాహీకి దిగారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువర్గాలను పోలీస్ స్టేషన్‌కు తరలించికౌన్సిలింగ్ ఇచ్చిపంపినట్లు సిఐతిమ్మారెడ్డి తెలిపారు.

నా వ్యక్తిగత కాల్ డేటాను సేకరించారు...చల్లా శ్రీలక్ష్మి : నా వ్యక్తిగత కాల్ డేటాను సేకరించి పోలీసుల వద్ద, రాజకీయ నాయకుల వద్ద చూపించారని అన్నారు. జెడ్పిటిసిగా ఉన్న తనను ఏ అధికారిక కార్యక్రమాలకు కూడా పిలవరాదని అధికారులపై ఒత్తిడి తెస్తున్నారని విమ ర్శించారు. ప్రజా ప్రతినిధిగా ఉన్న తన వ్యక్తిగత కాల్ డేటాను ఎందుకు సేకరించారని దీనికి పోలీసులు సమాధానం చెప్పాలని అన్నారు. ఈ విషయంపై సైబర్ పోలీసులకు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

అబద్ధపు ఆరోపణలు చేస్తున్న శ్రీ లక్ష్మి....: ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి
మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించేది చల్లా కుటుంబం రక్తంలోనే లేదని మహిళలు అంటే చల్లా కుటుంబానికి ఎంతో గౌరవం అని అన్నారు. మేము ఎలాంటి వ్యక్తిగత కాల్ డేటాను సేకరించలేదని కానీ చల్లా శ్రీలక్ష్మి అబద్ధపు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. మేము ఎవరిని కూడా అగౌరవ పరిచే విధంగా ప్రవర్తించలేదని అన్నారు. అంతే కాకుండా చల్లా శ్రీలక్ష్మీ వర్గానికి చెందిన వారుకూడా ఉప్పలపాడులో జరిగిన జగనన్న సురక్షలో అబద్ధపు విమర్శలు చేశారని ఇకనైనా ఇలాంటి అబద్ధపు విమర్శలు మానుకోవాలని అన్నారు.

అమెరికాలో ప్రమాణ స్వీకారం
శిరివెళ్ళలో సంబరాలు

విశాలాంధ్ర – శిరివెళ్ల : తాన అధ్యక్షులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ తాలూకా రాజా నగరం గ్రామ వాస్తవ్యులు ప్రముఖ ప్రవాస భారతీయులు పారిశ్రామిక వేత్త అయినటువంటి శృంగవరపు నిరంజన్ అమెరికాలో ఆదివారం తెల్ల వారు జామున ఉదయం (9-7-2023)న ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆంధ్రప్ర దేశ్ రాష్ట్రంలోని నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గం శిరివెళ్ల మండలం లోని ఒక చిన్న మారుమూల మజారా గ్రామం అయినటువంటి రాజనగరం లో పుట్టి పెరిగి విద్యా బుద్ధులు నేర్చుకుని నేడు ఎవరికి అందనంత ఎత్తుకు ఎదిగి ప్రపంచంలోనే అతిపెద్ద అసోసియేషన్ అయినటువంటి తానా అధ్యక్షునిగా అమెరికాలోని ప్రజలు ఎన్నుకోవడం, రేపు ఆదివారం ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా ఆయన అభిమానుల్లో కుటుంబ సభ్యుల్లో బంధుమిత్రుల్లో సంబరాలు అంబరాన్నంటాయి.ప్రముఖ రియల్ ఎస్టేట్ బిజినెస్ మేన్ పుల్లయ్య చౌదరి అధ్వర్యంలో శృంగవరపు నిరంజన్ ప్రమాణ స్వీకార వేడుకల ఆత్మీయుల ఆనందోత్సవాలు మిన్నంతుతున్నాయి. గత కొన్ని సంవత్సరాల నుండి ఇండియాలో పలు సేవా కార్యక్రమాలలో పాల్గొనడం వల్ల అభి మానుల హృదయాల్లో నిరంజన్ చెరగని ముద్ర వేసుకున్నారు.తానా అధ్యక్షులుగా తాన ప్రెసిడెంట్‌గా 2023 - టు 2025) కొనసాగనున్న నేపథ్యంలో దేశ విదేశాల్లో ఉన్నటు వంటి భారతీయులు ప్రవాస ఆంధ్రుల నుండి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయనిమాలపాటి పుల్లయ్య చౌదరి పేర్కొన్నారు. మారుమూల చిన్నపాటి గ్రామంలో పుట్టి పెరిగి అమెరికాలోని తానా అసోసియేషన్ సంస్థ ప్రెసిడెంట్‌గా ఎన్నిక కావడం ఎంతో గర్వించదగ్గ విషయమనిఅభిమానులు, శ్రేయోభిలాషులు,మిత్రులు, హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

ఎన్నిక పట్ల హర్షం

విశాలాంధ్ర-డోన్ : నంద్యాల జిల్లా డిహెచ్‌పిఎస్ నూతన ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనటువంటి కొమ్ము ప్రభాకర్ ఎన్నిక పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం ప్రభాకర్ ను దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో శనివారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి మోటా రాముడు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రణత్ యాదవ్ పూలమాలలు వేసి సన్మానించారు.వారు మాట్లాడుతూ దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల పట్ల చూపుతున్నాయని వివక్షపై ఎప్పటికప్పుడు ఉద్యమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు వాసు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సూర్య ప్రతాప్, ఏవైఎఫ్ మండల నాయకులు రంగస్వామి, విజయ్,రాఘవేంద్ర, మహేష్, సంజప్ప,కుమార్,మనోహర్,శేఖర్ పాల్గొన్నారు.

చిన్న ఉశేనికి మృతికి సీపీఐ సంతాపం

విశాలాంధ్ర – నంద్యాల : కర్నూలు జిల్లా ఆస్పరి మండలం డి.కోటకొండ గ్రామానికి చెందిన సీపీఐ కార్యకర్త చిన్న హుస్సేన్ గుండెపోటుతో మరణించడం ఆయన కుటుంబానికి, సీపీఐకి తీరని లోటని ఆయనకు నంద్యాల సీపీఐ కార్యాలయంలో సీపీఐ జిల్లా సమితి తరపున సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబాఫక్రుద్దీన్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె ప్రసాద్ సంతాపం తెలిపారు. సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ కర్నూలు జిల్లా సీపీఐ ఆధ్వర్యంలో వేదవతి ప్రాజెక్టును ఎనిమిది టిఎంసిల సామర్థ్యంతో పూర్తిచేసి ఆలూరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు సాగు, త్రాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఉదయం మొలగవల్లి గ్రామం నుండి నిర్వహించ తలపెట్టిన పాదయాత్రలో ఆస్పరి మండలం డి కోటకొండ గ్రామానికి చెందిన చిన్న ఉసేని ఆలూరు సమీపంలో భోజన విరామ సమయంలో భోజనం చేస్తూ హఠాత్తుగా కుప్పకూలి గుండెపోటుతో మరణించడం జరిగిందన్నారు. ఆయన మరణాన్ని తెలుసుకొని నంద్యాల సీపీఐ జిల్లా సమితిగా ఆయన మరణం ఆయన కుటుంబానికి సీపీఐకి తీరని లోటు అని సంతాపం తెలుపుతూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలపడం జరిగింది.

వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర – డోన్ రూరల్ : రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, డోన్ మండల అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ రాజేశ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా నారాయణమూర్తి, జడ్పీటిసి సభ్యులు రాజ్ కుమార్ అధ్యక్షతన ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్ భవన ప్రారంభోత్సవ కార్యక్రమం, రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు.మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్, డోన్ బేతంచర్ల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు చంద్రన్నగాజుల సంజీవులు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మదన గోపాల్,సింగిల్ విండో ప్రెసిడెంట్ తిరుమల్ రెడ్డి, డిసిసిబి బోర్డ్ డైరెక్టర్ సీమ సుధాకర్ రెడ్డి, లాయర్ నాగభూషణ్ రెడ్డి, కౌన్సిలర్లు దినేష్ గౌడ్, నాగేంద్ర మూర్తి, సుంకన్న, ఇతర ప్రజాప్రతి నిధులు అధికారులు మండల వ్యవసాధికారి అబ్దుల్ షఫీ, డోన్ మార్కెట్ యార్డ్ సెక్రటరీ మధు కృష్ణారెడ్డి, సూపర్వైజర్ శివ ,బేతం చెర్ల వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్, టెక్నికల్ వ్యవసాయ అధికారి నవీన, వ్యవసాయ విస్తరణ అధికారులు చంద్రశేఖర్, రాధా, ప్రమీల బెన్ని రాజు, మహమ్మద్, మధు మరియు గ్రామ వ్యవసాయకులు రైతులు, పాల్గొన్నారు.

భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

విశాలాంధ్ర – మహానంది : మహానంది మండలం నందిపల్లి గ్రామ సమీపంలో ఉన్న సూర్యనంది దేవస్థానానికీ గోపవరం గ్రామ పొలిమేరలో ఉన్న దేవస్థానాన్ని భూమికి రాస్తాకు ఇచ్చిన భూమిపై సర్వహక్కులు కల్పించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా పక్రుద్దీన్ సిపిఐ మహానంది మండల కార్యదర్శి.వీరప్ప. జిల్లా సమితి సభ్యుడు. సోమన్న. ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నాయకులు మాట్లాడుతూ మహానంది మండలం నందిపల్లి గ్రామ ంలోని సూర్యనంది దేవస్థానంకు సంబంధించిన గోపవరం గ్రామ పొలిమేరలో ఉన్నటువంటి దేవస్థాన భూమి సుమారు 9ఎకరాల 15సెంట్ల భూమికి నంది పల్లె గ్రామా నికి చెందిన ఆవుల నాగేశ్వరరెడ్డి గారి నుండి నాలుగు సెంట్లు భూమిని రాస్తాకు దేవస్థానం వారు 12 సంవత్సరాల కిందట వారి నుండి కొనడం జరిగిన ఈరోజు వరకు రిజిస్టర్ చేపించక పోవడం జరిగిందని ఈ విషయంపై పలుమార్లు గ్రామ ప్రజలు సూర్య నంది దేవస్థానం ఈవో చంద్రశేఖర్ రెడ్డికి తెలియజేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకుపోవడం విచా రకరమని అన్నారు. ఎండోమెంట్ అధికారులు ప్రసిద్ధిగాంచిన నవనందుల లో ఒకటైన సూర్య నంది దేవస్థానానికి కనీస వసతుల సౌకర్యాలు కల్పించడం నిర్లక్ష వహిం చడం బాధాకరమని వెంటనే దేవ స్థానం అధికారిదేవాలయం సం బంధించిన రాస్తా భూమిని హక్కును ఆవుల నాగేశ్వరరెడ్డి నుండి పూర్తిస్థాయిలో రిజిస్ట్రేషన్ చేపించు కోవాలనిపైనాయకులు డిమాండ్ చేశారు.

టిడ్కో, ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులకు అందించాలి

విశాలాంధ్ర - కర్నూల్ సిటీ : టిడ్కో ఇందిరమ్మ ఇళ్ళను లబ్ధిదారులకు అందించాలని కోరుతూ సీపీఐ నేతృత్వంలోని టిడ్కో గృహాల సాధన సమితి ఆధ్వర్యంలో జులై 10న కలెక్టరేట్ కార్యాలయం ఎదుట మహా ధర్నా చేపట్టనున్నట్లు సీపీఐ సీనియర్ నాయకులు కె.జగన్నాథం పేర్కొ న్నారు. టిడ్కో గృహాల సాధన సమితి ఆధ్వర్యంలో టిడ్కో ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులకు అందిం చాలని కోరుతూ గత నెల రోజులుగా కొనసాగు తున్న ప్రచార కార్యక్రమాన్ని శనివారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం వద్ద సీనియర్ నాయకులు కె.జగన్నాథం ప్రారంభించారు. లక్ష్మీ నగర్ శ్రీరామ్ నగర్, గణేష్ నగర్, ఎద్దుల ఈశ్వర్ రెడ్డి నగర్, జొహరాపురం,వన్ టౌన్, బుధవారం పేట,బంగారుపేట, స్వామి రెడ్డి నగర్, తదితర ప్రాంతాలలో ఆటో ప్రచార కార్యక్రమం కొనసాగింది. జగన్నాథం మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ రాజు విహార్ సెంటర్ అంబేద్కర్ భవనం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, అక్కడే మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్యలు హాజరవుతారన్నారు. లబ్ధిదారుల ందరూ మహాధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. నగర కార్యదర్శి పి రామకృ ష్ణారెడ్డి, సహకార దర్శి మహేష్, కార్యవర్గ సభ్యులు నాగరాజు, అన్వర్, సోమన్న, బిసన్న, కుమార్, బాబయ్య, కృష్ణ,అమినాబి,మౌలాలి,రెహమాన్,రామచంద్ర,వెంకటేష్,రాములు పాల్గొన్నారు.

శిథిలావస్థలో ఫిల్టర్ బెడ్

విశాలాంధ్ర - హొళగుంద : హొళగుంద ప్రజలకు త్రాగు నీటి నీ సరఫరా చేయడానికి ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు ఫిల్టర్ బెడ్‌ను నిర్మించారు ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన ఫిల్టర్ బెడ్ శిథిలావస్థకు చేరుకొని అధ్వానంగా ఉన్న ప్పటికీ అధి కారుల నిర్లక్ష్యంతో కలిసి నీటిని ప్రజలకు సరఫరా చేస్తు న్నారు. ఫిల్టర్ బెడ్‌కి పైకప్పు మూతను పగలగొట్టడంతో గాలికి దుమ్ము ధూళి చెత్తాచెదారం ఫిల్టర్ బెడ్ లో పడడం వల్ల మంచినీరు కలుషితం అవుతుందని ప్రజలు ఆరోపిం చారు. ఫిల్టర్ బెడ్ కి విద్యుత్ మోటార్ల పైపులను బిగించి గ్రామాలకు త్రాగునీటిని అధికారులు సరఫరా చేస్తున్నారు. అయితే ఫిల్టర్ బెడ్‌ను పగల గొట్టిన చోట అధికారులు మరమ్మత్తు చేయ కపోవడం వల్ల మీరు కలుషితంగా మారు తున్నా యని ప్రజలు వాపోయా రు. సంబంధిత అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి ఫిల్టర్ పట్టు మరమ్మతు చేసి పరిశుభ్రమైన త్రాగు నీటిని ప్రజలకుఅందించాల్సినబాధ్యత అధికారులపై ఉన్నది.

రాష్ట్ర క్యాన్సర్ యూనిట్ సందర్శన

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల : కర్నూలు ప్రభుత్వ సరోజన వైద్యశాలను ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ మెడికల్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ భూమిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి శనివారం ఉదయం స్టేట్ క్యాన్సర్ యూనిట్‌ను సందర్శించారు. స్టేట్ క్యాన్సర్ యూనిట్ తో పాటు కొత్తగా నిర్మిస్తున్న జిల్లా వ్యాధి నిర్ధారణ కేంద్రం మరియు కర్నూలు మెడికల్ కాలేజీలో నూతనంగా నిర్మిస్తున్న లెక్చరర్ గ్యాలరీ యొక్క సివిల్ వర్క్స్ ను మాస్టర్ ప్లాన్ బిల్డింగ్ పనుల గురించి స్థానిక ఇంజనీర్లతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ స్టేట్ క్యాన్సర్ యూనిట్ తో పాటు జరుగుతున్న ఇతర సివిల్ వర్క్స్ బిల్డింగ్ పనులను త్వరితంగా పూర్తి చేయాలని ఇంజనీంర్లను కాంట్రాక్టర్లకు తెలియజేశారు. చైర్మన్‌తో పాటు కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ నరేంద్రనాథ్ రెడ్డి, డిప్యూటీ సూపరింటెం డెంట్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి,ఆర్ఎంఓ డాక్టర్ వెంకటరమణ,కేఎంసీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ హరి చరణ్,హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ డాక్టర్ కిరణ్ కుమార్,ఏపీఎంఎస్ఐడిసి ఇంజనీర్లు ఎస్ఇ రమేష్ రెడ్డి, ఈ ఈ శ్రీనివాసరెడ్డి, డిఈ రాజగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంటా కిష్టగిరి మండల అధ్యక్షులు డాక్టర్ వెంకటరామిరెడ్డి ఉన్నారు.

ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ పెరిగిన చెట్లు

విశాలాంధ్ర - హొళగుంద : హొళగుంద తేరు వీధిలోని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ చెట్లు, పిచ్చి మొక్కులు ఏపుగా పెరిగి విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ప్రజలు వాపోయారు. విద్యుత్ చెట్లు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లకు తీగలకు తగిలితే విద్యుత్ ప్రమాదం జరుగుతుందని ఆందోళన చెందారు. విద్యుత్ తీగల తాకితే విద్యుత్తు తీగలు రోడ్డుకు అడ్డంగా పడిన సందర్భాలు కూడా ఎన్నో ఉన్నాయని విద్యుత్తు ట్రాన్స్ఫర్ పక్కన బళ్ళారి ఆలూరు రోడ్డు పక్కన ఉండడం వల్ల వాహన రాకపోకలు అధికంగా ఉంటుందని ప్రజలు తెలిపారు. పిచ్చి మొక్కలు చెట్లు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లకు తాకడం వల్ల విద్యుత్ అంతరాయం కలుగుతుందని రాత్రి వేళల్లో చీకటి లో ఉండాల్సిన పరిస్థితి వస్తుందని ప్రజలు వాపోయారు. వర్షాకాలం ప్రారంభమైనందున అధికారులు విద్యుత్ వైర్లకు అడ్డంగా వచ్చిన చెట్లను మొక్కలను తొలగించారని అయితే విద్యుత్ ట్రాన్స్ఫర్లను చుట్టూ పెరిగిన మొక్కలను ఏరి వేయడంలో నిర్లక్ష్యం వహించారని ప్రజలు ఆరోపించారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని పిచ్చి మొక్కలను కంపచెట్లను తొలగించాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

ఉచిత గుండె వైద్య శిబిరానికి స్పందన

విశాలాంధ్ర - చిప్పగిరి : ఎన్ని దానాలు చేస్తే ఏముంది గొప్పతనం నిరుపేదలకు చేసే సేవలోనే ఉన్నది గొప్పతనం అనే నినాదంతో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఉమ్మడి జిల్లాల పంచాయతీరాజ్ వింగ్ అండ్ జోనల్ అధ్యక్షులు, చిప్పగిరి జెడ్పిటిసి సభ్యులు విరుపాక్షి ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రమైన చిప్పగిరి లోని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు, కీర్తిశేషులు వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి సందర్భంగా ఉచిత గుండె వైద్య శిబిరమును నిర్వహించారు. ముందుగా కీర్తిశేషులు వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలు మాలలు వేసి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ సృష్టికర్త ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా నిరుపేదల కొరకు అనంతపురం కిమ్స్ హాస్పిటల్ వారిచే ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని ఉచిత శిబిరమునకు చిప్పగిరి గ్రామ ప్రజలతోపాటు మండల పరిధిలోని బెల్డోన, కుందన గుర్తి, ఏరూరు, నేమకల్లు, నగర డోన , బంటనహాల్ , రామదుర్గం గ్రామాల నుండి అత్యధిక సంఖ్యలో వైద్య శిబిరంలో చికిత్సలు చేవించుకోవడంతో విశేష స్పందన లభించిందని, చేతిలో డబ్బులు లేక ఆసుపత్రులకు వెళ్లలేని స్థితిలో ఉన్న నిరుపేదలు ఉచిత గుండె వైద్య శిబిరంపై సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు మరి ఎన్నో నిర్వహించి నిరుపేదలకు అండగా నిలవాలని ఉమ్మడి జిల్లా పంచాయతీరాజ్ జోనల్ అండ్ వింగ్ అధ్యక్షులు, చిప్పగిరి జెడ్పిటిసి విరుపాక్షిని అభినందించారు.

కుటుంబ సభ్యులను కలిసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - వెల్దుర్తి : గత మూడు రోజుల క్రితం గుండెపోటుతో మరణించిన క్రిష్ణగిరి సీనియర్ పత్రికలు నాగయ్య వెల్దుర్తి పట్టణం లోని కుటుంబ సభ్యులను శనివారం పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మా పరామర్శించారు. పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ మీకు మీ కుటుంబానికి ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని అవసరమైనప్పుడు ఫోన్ చేస్తే వెంటనే వస్తానని అన్నారు.

హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : హమాలీ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, 50 సంవత్సరాలు దాటిన కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ ప్రధాన కార్యదర్శి లాయర్ నేసే. కృష్ణయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి లు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రమైన సీపీఐ కార్యాలయంలో తెర్నేకల్ గ్రామ లోడింగ్ అన్లోడింగ్ హమాలీ యూనియన్ ముఖ్య కార్యకర్తలు సమావేశాన్ని ఏఐటీ యూసీ మండల గౌరవ అధ్యక్షులు ఎం. నరసరావు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమాన్ని మరిచి బడా కార్పొరేట్ వ్యాపాం"స్తుల కొమ్ముకాస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వరంగ సంస్థల నిర్వీర్యానికి పాలక ప్రభుత్వాలు పూనుకున్నాయన్నారు. కార్మికుల సంక్షేమం మరచి బడా కార్పొరేట్ వ్యాపారస్తుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని ఆరోపించారు. కార్మిక రంగ సంక్షేమం కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి కార్మికుల అభివృద్ధి కోసం తోడ్పడాలని తెలిపారు. అనంతరం హమాలీ యూనియన్ నూతన శాఖ ఏర్పాటు. తెర్నేకల్ లోడింగ్, అన్లోడింగ్ హమాలీ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధ) శాఖ అధ్యక్షులుగా బాటమీద రాజు, ఉపాధ్య క్షులుగా కుసుమాకర్, పెద్దయ్య, హరికృష్ణ, ప్రధాన కార్య దర్శిగా తెలుగు మాదన్న, సహాయ కార్యదర్శిగా రాముడు, సుధాకర్, రంగడు, కోశాధికారిగా తెలుగు రాజశేఖర్‌లతోపాటు కమిటీ సభ్యులుగా 21మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఏఐటియుసి జిల్లా డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎన్. కృష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు తిమ్మప్ప, వీరాంజి, హమాలీ నాయకులు గోపాల్, మధు, రామకృష్ణ ప్రసాద్, చంద్రశేఖర ప్రసాద్, కేశన్న, రంగస్వామి, వెంకటేష్, రాముడు, రాజు, అర్జున్, ప్రభాకర్ పాల్గొన్నారు.

రైతులకు ఉచితంగా పంట బీమా వర్తింపు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జిల్లాలో డా.వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా కింద 2022 ఖరీఫ్ పంట నష్టపోయిన 2,42,426 రైతులకు రూ. 192.52 కోట్ల బీమా పరిహారం నేరుగా వారి ఖాతాలలోకి జమ అయిందని కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టరు సంజీవ్ కుమార్ పేర్కొన్నారు. అన్నదాతకు అండగా నిలుస్తూ వరుసగా నాలుగవ ఏడాది డా.వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా పథకం కింద 2022 ఖరీఫ్ పంట నష్టపోయిన రాష్ట్రంలోని 10.20 లక్షల మంది రైతన్నలకు ఈ ఖరీఫ్ ప్రారంభంలోనే రూ.1,117.21 కోట్ల బీమా పరిహారాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నుంచి శనివారం ఉదయం బటన్ నొక్కి బీమా మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేశారు. శనివారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో జరిగిన జిల్లా స్థాయి కార్యక్రమంలో కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టరు సంజీవ్ కుమార్, కోడుమూరు శాసన సభ్యులు డా.సుధాకర్, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వ లన చేసి ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసారం వీక్షించిన అనంతరం....కర్నూలు జిల్లాలోని 2,42, 426 మంది రైతులకు సంబంధించిన డా.వైఎస్ ఆర్ ఉచిత పంటల బీమా పరిహారం రూ. 192.51 కోట్లు మెగా చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. కోడుమూరు శాసన సభ్యులు డాక్టర్ సుధాకర్, కర్నూలు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర్ , వ్యవసాయ శాఖ జేడి పిఎల్.వరలక్ష్మి, ఏపీఎంఐపీ పిడి ఉమాదేవి, మత్స్య శాఖ అధికారి శ్యామల, జిల్లా హార్టికల్చర్ అధికారి రామాంజనేయులు, కెవికె బనవాసి ప్రిన్సిపల్ శాస్త్రవేత్త డా.సుజాతమ్మ, ఆత్మ డిపిడి శ్రీలత, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు వైఎస్ఆర్

విశాలాంధ్ర - పత్తికొండ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కీర్తిశేషులు డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి 74 వ జయంతి వేడుకలను శనివారం పత్తికొండలో ఘనంగా నిర్వహించారు. వై.యస్.విగ్రహానికి ముందు గా ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి భారీ పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అపర భగీరథుడు, రైతు బాంధవుడు డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. పార్టీ శ్రేణులు వైయస్సార్ ను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. సర్పంచ్ కొమ్ము దీపిక, ఎంపీపీ నారాయణదాసు,మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ, జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగడు,మండల కన్వీనర్ కారం నాగరాజు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్ఆర్సివి నాయకులు పాల్గొన్నారు.

పెద్దకడబూరు : మండల పరిధిలోని వివిధ గ్రామాలలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన పెద్దకడబూరులో వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, బస్టాండ్ ఆవరణంలోని వైయస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర రెడ్డి, గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, మాజీ ఎంపీపీ రఘురామ్ మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాల వారి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత డాక్టర్ వైయస్ రాజ శేఖర్‌రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. పేద ప్రజల కోసం 108, 104, ఉచిత వైద్య సేవలు ప్రవేశపెట్టి పేదల గుం డెల్లో నిలిచి పోయారన్నారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు.రైతులకు కొబ్బరి మొక్కలు పంపిణీ చేశారు.నాయకులు రవి చంద్రా రెడ్డి, విజయేంద్ర రెడ్డి, గజేంద్ర రెడ్డి, బ్రహ్మయ్య, ముక్కరన్న, అర్లప్ప, వీరేష్, హను మంతురెడ్డి,చంద్రశేఖర్,సుందరం,కార్యకర్తలు పాల్గొన్నారు.

కౌతాళం : దివంగత రాష్ట్ర ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి రైతు బాంధవుడిగా సేవలందించి రైతుల మనసుల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్నాడని వైయస్సార్సీపీ మండల నాయకుడు ప్రహ్లాదాచారి కొనియాడారు. శనివారం రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామ సర్పంచ్ పాల్ దినాకర్, మండల ఉపాధ్యక్షులు బుజ్జి స్వామి, మాజీ మండల ఉపాధ్యక్షులు చౌదరి బసవరాజ్ ఉప సర్పంచ్ తిక్కయ్య, మాజీ సర్పంచ్ అవతారం, నాయకులు వడ్డే రాముడు, రాజాహమ్మద్, సమద్, డింగి రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి రూరల్ : పట్టణంలో దివంగత నేత డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను మండలకన్వీనర్ రవిరెడ్డిఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణంలో స్థానిక పాత బస్టాండ్ లో ఉన్న వైయస్సార్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెద్ద రెడ్డి,పట్టణ కన్వీనర్ వెంకట్ నాయుడు, సూదేపల్లె, వెంకటేశ్వర్ రెడ్డి, పాల్గొన్నారు.

కృష్ణగిరి : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలుగు ప్రజల గుండెచప్పుడు దివంగత నేత వైయస్సార్ రాజశేఖర్ రెడ్డిని మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన క్రిష్ణగిరిలో వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి 74 వ జయంతి వేడుకలను పురస్కరించుకుని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. సింగిల్ విండో అధ్యక్షులు బ్రహ్మానంద రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ మాధవరావు ,మండల యూత్ అధ్యక్షులు ఆర్ లక్ష్మి కాంత్ రెడ్డి, జయరాం రెడ్డి, కంబాలపాడు కృష్ణమూర్తి, రామకృష్ణాపురం సుభాష్, ఆలంకొండ సుదర్శన్ ఆచారి, తెలుగు వెంకటేష్, అమకతాడు బాలు, గోవిందురాజులు, బాలమద్ది కటారుకొండ సురేష్, అమకతాడు శేఖర్ కార్యకర్తలు అభిమాను తదితరులు పాల్గొన్నారు.

కోసిగి : మహానేత స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 74 వ జయంతి వేడుకలను శనివారం కోసిగిలో ఘనంగా నిర్వహించారు.మంత్రాలయం శాసనసభ్యులు వై బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు మండల ఇంచార్జీ మురళీ మోహన్ రెడ్డి నేతృత్వంలో ఘనంగా జరిగాయి. మండల ఎంపీపీ పెండేకల్లు ఈరన్న మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి పాలనలో ప్రవేశపెట్టిన పథకాలు, అన్ని వర్గాల ప్రజలకు రైతన్నకు చేసిన సేవలను కొనియాడారు. వైకాపా నాయకులు, కార్యకర్తలు,వైయస్సార్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కోడుమూరు : నియోజకవర్గ కేంద్రమైన పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు వేడుకలను ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వైసీపీ శ్రేణులు ఎంతో ఘనంగా నిర్వహిం చారు. శనివారం పట్టణంలోని స్థానిక సొసైటీ కార్యాలయంలో కోడుమూరు నియోజకవర్గ ఇన్చార్జి,కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, వైసిపి వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆదిమూలకు సతీష్, జడ్పిటిసి రఘునాథరెడ్డి, సొసైటీ కన్వీనర్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు కార్యకర్తలు వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అలాగే కేక్ కూడా చైర్మన్ కోట్ల హర్ష చేతుల మీదుగా కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. మాట్లాడుతూ వైయస్సార్ ప్రజాసంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు.ఆదిమూలపు సతీష్, రఘునాద రెడ్డి, కృష్ణారెడ్డిలు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు. స్థానిక వైసిపి నాయకులు శ్రీనివా సరెడ్డి,ఈశ్వరరెడ్డి,ప్రవీణ్ కుమార్,రవికుమార్ రెడ్డి,రమేష్ నాయుడు, జితూరిప్రసాద్, తెనేశ్వరరెడ్డి, కరెంటు మల్లారెడ్డి, లింగమూర్తి,రాంపురం శివరాముడు,వార్డు సభ్యులు ఆకుల రవి,వీరన్న, విష్ణుదాస్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

దేవనకొండ రూరల్ : ఆరోగ్య శ్రీ సృష్టి కర్త పేద ప్రజల గుండె చప్పుడు దివంగత మాజి ముఖ్యమంత్రిరాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరని ప్రారంభించిన వైస్సార్సీపీ రాష్ట్ర నాయకులు తెర్నేకల్ సురేందర్ రెడ్డి గ్రామ సర్పంచ్ అరుణ్ కుమార్ రాజశేఖరరెడ్డి రెడ్డి 74వ జయంతి సందర్భంగా తెర్నేకల్ గ్రామంలో మెడికవర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని వైస్సార్సీపీ రాష్ట్ర నాయకులు సురేందర్ రెడ్డి ప్రారంభించారు.గ్రామ సర్పంచ్ అరుణ్ కుమార్ మండల కన్వినర్ మల్లికార్జున మాజీ కేడీసీసీ డైరెక్టర్ దాసరి లుముంబ ఎంపీటీసీ నమ్మాల శ్రీనివాసులు వైస్సార్సీపీ సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి శేషాద్రి రెడ్డి మాజీ ఎంపీటీసీలు చాప ఈరన్న వాల్మీకి రాఘవేంద్ర పులి నరేష్ వైస్సార్సీపీ నాయకులు దుమ్ము హనుమంతు గద్దం నాగరాజు బడేసాహెబ్ బొబ్బే భూసి మల్లేష్ లింగన్న నాగన్న ఏషేప్ రాజు తదితరులు పాల్గొన్నారు.

హొళగుంద : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతును రాజుగా చేశారని దేవరగట్టు మాల మల్లేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మాల మల్లేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ వైకాపా మండల కన్వీనర్ షఫీ ఉల్ల ఎంపీపీ నూర్జహాన్ బి తనయుడు ఈసా మండల సింగల్ విండో అధ్యక్షుడు ఎం మల్లికార్జున పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.దేవరగట్టు మాల మల్లేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన కేకును కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు.వైకాపా నాయకుడు మేలి గిరి, వైఎస్ఆర్ చిత్రవటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు కిష్టప్ప, వాలంటీర్లు వెంకటేష్, ఈరన్న ,మారెప్ప,లక్ష్మణ, వీరేష్,మంజు,ఎంపీఈఓ ఉత్తరకుమార్రైతులు పాల్గొన్నారు.

ఆదోని రూరల్ : కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలన్నదే దివంగత నేత కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయమని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వైయస్సార్ అభిమానులు రాహుల్ గాంధీ ప్రధాని కోసం కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నీలకంఠప్ప,పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు దిలీప్ దోక సూచించారు. ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ రాజకీయ కుల మత భేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ తెలుగుజాతి ముద్దుబిడ్డలంటూ సంక్షేమ పథకాలు కల్పిస్తూ ప్రజల మన్ననలు పొందిన మహా నేత అన్నారు.వైయస్సార్ చేపట్టిన పాదయాత్రలో రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గమనించి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రుణమాఫీ ఉచిత విద్యుత్ మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ మరెన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి ఔన్నత్యాన్ని చాటుకున్నాడన్నారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతిరావు, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి సాయినాథ్, దేవిశెట్టి వీరేష్,శ్రీనిత్, నిసార్ అహ్మద్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

ఆస్పరి : మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 74 వ జయంతి వేడుకలను వైకాపా మండల కన్వీనర్ పెద్దయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జగనన్న కాలనీలో శనివారం ఘనంగా నిర్వహించారు.స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులు, బాలింతలు, వృద్ధులకు పళ్ళు, బెడ్లను అందజేశారు. రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక రైతు భరోసా కేంద్రంలో రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మూలింటి రాధమ్మ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్, జడ్పిటిసి దొరబాబు, ఎంపీపీ సుంకర ఉమాదేవి భర్త రామాంజనేయులు, మండల జెసిఎస్ కన్వీనర్ బసవరాజు, సొసైటీ సీఈవో అశోక్, ముత్తుకూరు సర్పంచ్ తోయజక్షప్ప, చిన్న హొతూర్ సర్పంచ్ హరికృష్ణ, ఎంపీటీసీ రాధాకృష్ణ, మాజీ డైరెక్టర్ బద్రి, వైకాపా నాయకులు తిమ్మప్ప, ప్రకాష్, రాజన్న గౌడ్, సోమన్న, కౌలిట్లయ్య, కుక్కల రంగన్న హార్టికల్చర్ అసిస్టెంట్ జ్యోతిర్మయి, అనిల్ నాయుడు పాల్గొన్నారు.

రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర - పత్తికొండ : ఈనెల 21న అనంతపురంలో జరిగే ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక చదువుల రామయ్య భవనంలో చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా సమితి సమావేశం జిల్లా అధ్యక్షులు మాధవస్వామి అధ్యక్షతన నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజక వృత్తిదారులు బట్టలను ఉతుకుతూ సమాజాన్ని శుభ్రంగా ఉంచడంలో ప్రధాన పోషిస్తున్నారని, రజకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యా యని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగంలో ఉన్న అన్ని విభాగాల్లో దోబీ ఉద్యోగాలను రజకులకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో అవసరమైన ధోబిఘాట్లను, నీటి సౌకర్యం, విద్యుత్, తదితర మౌలిక వసతులను ప్రభుత్వమే ఉచితంగా కల్పించాలని డిమాండ్ చేశారు. రజకులకు ముడి సరుకులు ధరలు తగ్గించి సబ్సిడీ ధరలకే ఇవ్వాలని, గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు పక్కా గృహాలను నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రజకులపై జరుగుతున్న దాడులను అరికట్టి, సామాజిక భద్రత చట్టాన్ని తీసుకువచ్చి రక్షణ కల్పించాలన్నారు.50 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్క రజకునికి వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రజకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 21న అనంతపురంలో జరిగే రాష్ట్ర సదస్సుకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చేతివృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కారన్న, జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్, సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి పి.భీమ లింగప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుదాస్, ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు పెద్దయ్య, నాయకులు వెంకటరామిరెడ్డి, మాదన్న, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

పరమేష్‌ను పరామర్శించిన ఏపీయూడబ్ల్యూజే నేతలు

విశాలాంధ్ర. ఎమ్మిగనూరు : సీనియర్ జర్నలిస్ట్, ఏపీయూడబ్ల్యూజే ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షుడు పరమేష్‌ను ఐజేయూ, ఏపీయూడబ్ల్యూజే నేతలు శనివారం పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అంతకుముందు ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. తగిన జాగ్రత్తలు తీసుకొని త్వరగా కోలుకోవాలని సూచించారు. పరమేష్‌ను పరామర్శించిన వారిలో ఐజేయూ జాతీయ సమితి సభ్యులు జి కొండప్ప,కె.నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈ.ఎస్.రాజు, జై శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి అంజి, జిల్లా ఉపాధ్యక్షుడు జాలవాడి భాష, జిల్లా సహాయ కార్యదర్శులు సతీష్, నూర్ అహమ్మద్, తాలూకా ప్రధాన కార్యదర్శి నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ, తాలూకా నాయకులు శివ, వెంకటేష్, ఈరన్న తదితరులు ఉన్నారు.

అభివృద్ధిపై భహిరంగ చర్చకు సిద్ధం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండలంలో నాలుగేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిపై భహిరంగ చర్చకు సిద్ధమని వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తంరెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి టిడిపి నాయకులకు సవాల్ విసిరారు. శనివారం పెద్దకడబూరు లో వారు భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచార బస్సు యాత్రలో టిడిపి నేతలు వైసీపీ ప్రభు త్వంపై, ఎమ్మెల్యేపై దుష్ప్రచారం చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. మంత్రా లయం నియోజకవర్గం ప్రజలకు మంచి చేస్తున్నారు కాబట్టి ఎమ్మెల్యేగా బాలనాగిరెడ్డిని గెలిపిస్తున్నారని తెలిపారు. టిడిపి బస్సు యాత్ర బూటకమని, అందులో టిడిపి నేత పంటల మార్పిడి మాదిరిగా ఎమ్మెల్యేను మార్చాలని అనడంపై వారు మండిపడ్డారు. టిడిపి నాయకులకు వారి హయాంలో చేసిన ఒక గొప్ప కార్యక్రమం కూడా లేక మాపై విమర్శలు చేస్తూ పోయారే తప్ప వారి కార్యక్రమాన్ని దిగ్విజయం చేసుకోలేక పోయారన్నారు. మండలంలో ఎవరి హయాంలో ఎంత అభివృద్ధి జరిగిందో భహిరంగ చర్చకు టిడిపి నాయకులకు వారు సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర రెడ్డి, గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, ఉప సర్పంచ్ విజయేంద్ర రెడ్డి, రవి చంద్రారెడ్డి, గజేంద్రరెడ్డి, బ్రహ్మయ్య చంద్రశేఖర్, ముక్కరన్న, అర్లప్ప, వీరేష్, హనుమంతురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్నదమ్ముల మధ్య ఘర్షణ

విశాలాంధ్ర - క్రిష్ణగిరి : వ్యవసాయ బోరు తగాదా విషయంలో అన్నదమ్ముల మధ్య ఘర్షణ చోటుచేసుకుని ముగ్గురు వ్యక్తులకు గాయాలైన సంఘటన చుంచుఎర్రగుడి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. గ్రామస్తుల వివరాల మేరకు గ్రామానికి చెందిన కురువ బసమ్మ కుమారులు ఐదుగురు అన్నదమ్ములు బోరు తగాదా విషయంలో ఒకరికొకరికి సరిపోక చిన్నపాటి ఘర్షణ చోటుచేసుకుని క్షణికావేశంలో పట్టుడు కట్టలు తీసుకొని ఒకరికొకరు దాడి చేసుకోవడం జరిగిందన్నారు. ఈ దాడిలో రామకృష్ణ, నాగ మద్దయ్య, బాలమద్దయ్య ముద్దుమద్దయ్యలకు తీవ్ర రక్త గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న స్థానికులు డోన్ ప్రభుత్వ వైద్యశాలకు వారిని తరలించి చికిత్స చేయించారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి విచారణ చేపట్టారు.